
# పెళ్ళిసందడి!

"శుభం బావగారూ" వరస కలుపుకున్నారు పెద్దవాళ్లు. కాబోయే వధూవరులు చూపులతోనే 'శుభం' చెప్పుకున్నారు. "కానీ ఒక్క విషయం చెప్పడం మరిచిపోయాను"అన్నాడు పెళ్ళికొడుకు తండ్రి, పాన్ పరాగ్ అడ్వర్‌టైజ్‌మెంటులా. సహజంగానే పెళ్లికూతురి తండ్రి గతుక్కుమన్నాడు. ఎందుకంటే అప్పటికే ఇచ్చిపుచ్చుకోవడాలు జరిగిపోయాయి. అంటే ఈయన ఇచ్చింది నిండు పళ్లెం, పుచ్చుకున్నది ఖాళీ పళ్లెం. ఇంకేం కోరికలు వస్తాయోనని ఒక్క క్షణం ఆలోచించి 'అయినా నిండా మునిగిన వానికి చలేమిటి వచ్చేది వేసవి కాలం' అని తనకు తానే సమర్ధించుకున్నాడు.

—బొడపాటి రమేష్



"నాన్చక విషయం చెప్పండి" అన్నది పెళ్లికొడుకు తల్లి.

ఆవిడలో అప్పుడే అత్తగారి హోదా, దానివల్ల వచ్చే దర్పం నరనరాల్లో పాకుతోంది. పెథిడిన్ మత్తులా. ఆ మత్తులోవే పెళ్లికూతురి వైపు చూసింది. కాబోయే అత్తగారి చూపుకు ఆమె ఒకింత భయపడింది. కానీ ఈ కాలంపిల్ల కావడంవల్ల దీన్ని భయపెట్టడం ఎంతసేపు అని ఆ క్షణంలోవే లెక్కకట్టింది.

"ఏంలేదు మీరేమనుకుంటారోనని" పెళ్లికొడుకు తండ్రి నసుగుతున్నాడు.

"అయ్యో తొందరగా శలవియ్యండి అవతల వర్జ్యం తరుముకు వస్తోంది"

"మీతో వచ్చిన చిక్కే ఇది. ఏవిషయం తేల్చి చెప్పరు. ఏం లేదు అన్నయ్యగారూ మావాడు పుట్టినప్పట్నించి సుస్తీతో ప్రాణం మీదకు రావడం జరిగేది. అసలు బతికి బట్టకట్టి ఇంత వాడవుతాడని అనుకోలేదు. అందువల్ల అప్పట్లో తిరుపతి వెంకన్నకి మొక్కుకున్నాం. స్వామి వీడు బతికి పెద్దవాడయితే వీడిపెళ్లి నీకొండ మీద చేస్తామని అది చెప్పడానికి మీ బావగారు కొంచెం మొహమాటపడుతున్నారు. అంతే" అన్నదావిడ.

అంతే అని ఆవిడ క్లుప్తంగా చెప్పాననుకుంది కానీ విన్న ఈయన బి.పి బాంబే స్టాక్ ఎక్స్ఛేంజి ఇండెక్స్‌లా అమాంతంగా పెరిగిపోయి అదేవేగంతో చల్లబడి స్థిమితపడి ఈయన్ని లౌక్యంలో పడేసింది.

"ఎంతమాట అక్కయ్యగారూ (?) (ఆవిడ వయసెంతో తెలియకపోయినా తనకంటే పెద్దదాన్నిగా భావించి గౌరవించడమన్నమాట) తాంబూలాలు పుచ్చుకున్న తర్వాత ఇలాంటి వాటిల్లో తన్నుకు చస్తామా. అయినా దైవ సాన్నిధ్యంలో మన చిరంజీవుల జీవితాలు ముడి పడతాయంటే అంతకంటే అదృష్టమేముంటుంది" అంటూ భార్యవైపు చూశాడు పెళ్లికుమార్తె తండ్రి.

ఆవిడచూపు కాల కౌశకుడి చూపులావుంది. కళ్ల జోడు ఏ క్షణాన్నయినా పగలడానికి సిద్దంగా వుంది.

"మరి దారి ఖర్చుల మాటేమిటి" వరుని తల్లి.

"నువ్వు మరీ చోద్యం. బావగారు మనచేత ఖర్చు పెట్టిస్తారా" అన్నాడు వరుని తండ్రి నిండుగావున్న తనజేబు తడుముకుంటూ

ఈసారి భార్య చూపులకు నిజంగావే భస్మమయి పోయాడు అమ్మాయి తండ్రి.

"వెళ్లొస్తాం బావగారు. మా సిద్దాంతి గారిని అడిగి ముహూర్తాలు పెట్టిస్తాను"

ఇక చూడాలి పెళ్లికూతిరి తండ్రి అవస్థ. సహజంగా పెళ్లి బడలిక అనేది ఆ శుభకార్యం కాస్త అయిపోయిన తర్వాత మొదలవుతుంది. అయితే తమ బాధ్యత నెరవేర్చాం అనే తృప్తితో ఆ బడలికని తోసిరాజని సంతోష పడతారు. కానీ మాధవరావు గారికి అమ్మాయి పెళ్లి కాకుండానే బడలిక కలిగింది. డీలా పడిపోయాడు. భార్య ఆసరాతో తనకున్న మనుషుల అండతో మూహూర్తాలు పెట్టించుకుని ప్రయాణానికి ఏర్పాట్లు ప్రారంభించాడు.

అది పెళ్లిళ్ల కాలం కావడంవల్ల తిరుపతి ప్రయాణం కష్టంగానే వుంటుంది. అందులోనూ పెళ్లి పార్టీలకు బోగీలు సరఫరా చేయాలంటే రైల్వే వాళ్లకుకూడా కష్టమే. అయితే ప్రజాసేవా కంకణం కట్టుకున్న వారవడం వల్ల కంకణం చేత్తోనే ప్రజలను మొట్టుతూ వాళ్లకు సేవ చేస్తుంటారు. అతికష్టం మీద పెళ్లి పార్టీకి రిజర్వేషన్ దొరికింది.

ఆడపెళ్లి వారికీ, మగపెళ్లి వారికి ఒకే బోగీలో రిజర్వేషన్ దొరికింది. మగ పెళ్లివారి జులుం రైలు పెట్టలోనే ప్రారంభమయింది. దీనికి తోడు అప్పటికప్పుడు వీళ్లతో ప్రయాణం కట్టిన పది మందికి (మగ పెళ్లివారి తాలుకు) రిజర్వేషన్ లేదు. ఆడ పెళ్లివారు తమకు దొరికిన బెర్తులుకూడా వాళ్లకు దానంచేసి రెండు బెర్తుల వరసల మధ్య ఖాళీ స్థలంలో దుప్పట్లు పరుచుకున్నారు. కానీ దీనికి T.T.E ఒప్పుకోలేదు. ఒక వలిగిపోయిన పుస్తకాన్ని అంతకంటే వలిగిన బాగ్‌లోంచి ఇంకా నలువుతూ తీసి ఎక్కువగా వున్నవాళ్లంతా ఫైన్ కట్టాల్సిందే అని రూలింగిచ్చాడు.

"బాబూ బోగీ దాకా వచ్చిన పెళ్లి అభాసు చేయకండి" అని బతిమిలాడడం మొదలు పెట్టాడు అమ్మాయి తండ్రి

దానితో పెళ్లికొడుకు తండ్రికి చిన్నతనమేసింది. "అంత బతిమిలారతారేమిటండీ బావగారు, ఆడిగింది ముఖాన కొట్టక" అన్నాడు.

T.T.Eకి కోపం వచ్చింది. ఆయన కుర్రతనంలోంచి మధ్యవయసు లౌక్యంలో పడుతున్న మనిషి.

"మొహాన కొట్టడమేమిటండీ, నేనేమైనా ముష్టివాడినా ఏదో పెళ్లి పార్టీకదాని సర్దుకుపోతుంటే, మీరయినా చెప్పండి పిన్నిగారు" అంటూ పక్కనే కూర్చుని పులిహోర ఆరగిస్తున్న ఒకావిడ వైపు చూశాడు.

ఆవిడ పిన్నిగారు అనిపించుకున్నందుకు అవాక్కయిపోయింది. అసలింత వరకు 'సంతూర్' వాడనందుకు తన్నుతాను తిట్టుకుంది. ఆ క్షణంలోనే ఇంటికి వెళ్లిన తర్వాత గోద్రేజ్ హెయిర్ డై వాడాలని తీర్మానించుకుంది.

"ఏమిటి ఫైన్ కడతారా లేదా" లేదంటే పక్కస్టేషన్లో దిగిపోండి"

T.T.E అల్టిమేటం ఇచ్చేశాడు,

"నువ్వూరుకో బావా" అంటూ ఒకాయన T.T.Eని బోగీ చివరకు తీసుకువెళ్లాడు. లెట్రిన్ వాసనకు దిమ్మ తిరిగిపోయిన ఆయన రాజీకి వచ్చి,

"సర్లెండి మీరు మీరు ఒకటికదా" అని సర్దుకుని 'విష్ యూ హాపీ మారీడ్ లైఫ్' అంటూ కుడిబుగ్గన చుక్క పెట్టుకుని కుడిచెంపన చేయి ఆనించి పెళ్లికూతురి వైపు చూస్తున్న పెళ్లికొడుక్కి షేక్ హాండ్ ఇచ్చేసి అవతల బోగీలోకి వెళ్లిపోయాడు. ఎందుకంటే ఆయన బర్త్‌కూడా వీళ్లే ఆక్రమించేశారు.

'పక్క' ఒప్పందం కుదరడంతో దుప్పట్లు పరిచారు.

"అక్కయ్యా నువ్వూ బావా ఈ బర్త్‌మీద సర్దుకోండే"

ఎక్కడి కొచ్చినా ఇదే తద్దినం.

"ఏమండీ బాబిగాడు నా దగ్గర వుండడంలేదు."

"వాడు పైనుంచి పడతాడే"

ఎందుకంటే ఎదురు బర్త్‌మీద అలివేణిని చూడాలంటే కుదరదు మరి.

మొత్తానికి పక్కలు కుదిరాయి.

"రైల్లోకూడా ఏమిటీ కుర్రచేష్టలు తిన్నగా పడుకోండి" ఒక భార్య తన భర్తకు వార్నింగ్ ఇచ్చింది.

"నాముఖం సరసం కూడానా ఇక్కడ పక్కచాలక ఛస్తుంటే " అన్నాడా పక్క బాధితుడు.

"వచ్చావా నా రాణీ" అన్నాడొకాయిన.

"ఎవత్తండి అది అంటూ వచ్చింది ఆయన భార్యారత్నం"

తీరా చూస్తే ఏముంది. తలుపు పక్కగా కొందరు పేకాట ప్రారంభించారు. అందులో ఒకాయనికి కావలసిన ఆఠీన్ రాణి వచ్చింది. అదీ ఆయన సంతోషం.

భార్య డిజప్పాయింటయిపోయి ఎక్కడి కొచ్చినా

ఈయనకు బుద్దిరాదు అని సణుక్కుంటూ ఆయన 'పక్క' దగ్గరికి వెళ్లింది. దోవలో కొందరి కాళ్లు తొక్కుకుంటూ

"ముక్క రాకపోతే వచ్చేది బుద్దే" అన్నాడొక పేక బాధితుడు.

వీళ్లెక్కిన రైలు తిరుపతి చేరుకుంది.

"అమ్మాయి అంత స్థితిమంతురాలు కాదల్లే వుంది. అసలు మా వాడికి ఎ.సి టూ టైర్ సంబంధాలే వచ్చాయి. ఏదో పిల్ల బాగుంది కదాని ఈ స్లీపర్ సంబంధం కుదుర్చుకున్నాం అన్నాడు పెళ్లికొడుకు మేనమామ.

ఆయన బనీను చిరుగులు చొక్కాలోంచి కనిపిస్తూనే వున్నాయి.

పెళ్లికూతురి తండ్రి ఇవన్నీ పట్టించుకునే పరిస్థితిలో లేడు.

ఏవయినా టాక్సీలు చూడండి బావగారు. బస్సుల్లో ప్రయాణమంటే నాకు మహా చిరాకు. అంటూ లేని చిరాకును, తెచ్చుకున్న దర్పంతో కలిపి ప్రదర్శించాడు పెళ్లికొడుకు తండ్రి. ఆయనవుండే జిల్లాలో రైలు వసతి లేదన్న విషయం ఆయనకు ఆక్షణంలో గుర్తుకు రాలేదు. టాక్సీల వాళ్లు వీళ్లచుట్టూ మూగారు. వాళ్లు మాట్లాడే తమిళం వీళ్లకు అర్థంకాదు. వీళ్లు మాట్లాడే తెలుగు వాళ్లకూ తెలుసు. కానీ మాట్లాడరు.


ప్రపంచంలోని తత్వవేత్తలనూ,
వారి తాత్విక సిద్ధాంతాలనూ ఆబాల గోపాలానికీ అర్థమయ్యే అచ్చ తెనుగులో పరిచయం చేసి
ఆంధ్రుల తాత్వికతను పెంచిన
శ్రీ నండూరి రామమోహన రావు
మళ్లీ వారం వారం మిమ్మల్ని 'విశ్వదర్శనం' చేయించబోతున్నారు.
ఫిలాసఫీ సీరియల్
విశ్వదర్శనం
త్వరలో

(34వ పేజీ తరువాయి)

యలను స్ఫురింపజేస్తూ ఆయన బాణీ కట్టిన ఆ పాట పల్లవి యిది–

"వస్తాడు నా రాజు ఈరోజు–
రానే
వస్తాడు నెలరాజు ఈరోజు.
కార్తీక పున్నమి వేళలోన
కలికి వెన్నెల కెరటాపైన–తేలి
వస్తాడు నా రాజు ఈరోజు."

'శ్రీరాగం'లోని సమస్త మాధుర్యాన్ని కుమ్మరించినట్టుంది ఈ బాణీ. "సువర్ణ సుందరి" లాంటి చిత్రాలలో రసనిర్భర సంగీతాన్ని అందించిన ఆదినారాయణ రావుగారు ఈ పాటలో కూడా తమ ప్రత్యేక ముద్రను ప్రస్తుటం చేసుకున్నారు. సీత పున్నమిరేయి తన రాజు రాకకు నిరీక్షిస్తున్నది. 'రాజు' అంటే ప్రభువు. 'రాజు' అంటే 'చంద్రుడు చరణంలో రాజు లక్షణాన్ని, నెలరాజు గుణాన్ని కలగలిపి ఇలా చెప్పాను.

"వేల తారకల నయనాలతో
నీలాకాశం తిలకించేను.
ఆతని చల్లని అడుగుల సవ్వడి
వీచేగాలి వినిపించేను."

జాబిలి వస్తున్నాడంటే ముందు చుక్క కళ్లలతో ఆకాశం ఎదురుచూస్తుంది. నెలరేడు నింగిలో ప్రవేశించగానే, అతని కిరణాలు నేలమీద సోకగానే, ఆ కిరణాలే చరణాలని భావించి ఆ రాక గురించి వీచేగాలి చెబుతుంది. అప్పుడు–

"ఆతని పావన పాద ధూళికై
అవని అణువణువు కలవరించేను.
అతని రాకకై అంతరంగమే
పాల సంద్రాన పరవశించేను."

చంద్రాగమనంతో సంద్రం పొంగడం ప్రసిద్ధ కవి సమయం. ఆవిడ అంతరంగం పాల సంద్రంలా ఉంది. తన ప్రియుడు జనప్రియుడు. అతని పాద స్పర్శ కోసం అవని కలవరిస్తున్నది. నిజమే. మాతృదాస్య. విముక్తికి బద్ధ కంకణుడైన ఆ రాజు తనవాడుగా మాత్రమే ఉండిపోతాడా? నిజ లక్ష్య సిద్ధి కోసం తనను విడిచి వెళ్లిపోతాడా? ఆత్మలు కలిపిన అనుబంధాలు అవి ఛిన్నమైనవని ఆ ముగ్ధ దృఢ నిశ్చయం. అంతటి అంకితభావం ఆమెది. ఆ భావనకే చివరి చరణంలో నేను తొడిగిన శబ్దాలివి.



"వెన్నెలలెంతగా విరిసిన గానీ/చంద్రుణ్ని విడిపోలేవులే/కెరటాలెంతగా పొంగిన గానీ/కడలిని విడిపోలేవులే/కలిసిన ఆత్మల అనుబంధాలు/ఏ జన్మకు విడిపోలేవులే/తనువులు వేరైనా దారులు వేరైనా/ఆ బంధాలే నిలిచేనులే." తుడిచిన అద్దం లాంటి మనసున్న ఆ ముద్దరాలి అనురాగ ప్రతిఫలనం అది. కథ ఇక్కడ అనుకోని మలుపు తిరుగుతుంది. పరిణయమా? ఉద్యమమా? ఆ కర్మవీరుని మొగ్గు ఉద్యమం వైపే. రామరాజు లక్ష్యశుద్ధికి పరవశించి, ఆత్మార్పణం చేసుకుని పంచభూతాల్లో కలిసిపోతుంది కన్నె సీత. అంతేకాదు రామరాజు పేరులో పూర్వపదంగా తాను మిగిలిపోతుంద. అల్లూరి రామరాజు అల్లూరి 'సీతారామరాజు' అయ్యాడని ఈ చిత్రకథ ఎంతో ఆత్మీయంగా చాటుతుంది. వీరరస ప్రధానంగా ఉప్పొంగే ఈ కథలో ఒక లలిత ప్రణయ గీతం రాసినా అది కథానాయకునితో అంతగా అనుబంధించి ఉండడం ఇక్కడ గమనించదగిన విశేషాంశం.

సమాప్తం

0

అందరూ తిరుమల చేరుకున్నారు.

పెళ్లికూతురి తండ్రి తమ ఊరి ఎం.ఎల్.ఎ రాసిచ్చిన కాగితాలు తీసుకుని కాటేజీలకోసం వెళ్లాడు.

ఆ కాగితాలు చూస్తూనే వాళ్లు పెదవి విరిచి బల్లమీద పెట్టారు. అవి ఎగురుకుంటూ కిటికీలోంచి వెళ్లిపోయి దిగువ తిరుపతి పోయే బస్సు టాపుమీద ఆగిపోయాయి. బస్సు కదిలింది.

"మినిస్టర్‌గారు చెప్పినా ఇవాళ కాటేజీలు దొరకవు. ఎందుకంటే ఒక మంత్రిగారి అమ్మాయి పెళ్లికోసమని అన్ని సత్రాలు బుక్ అయిపోయాయి."ఇదీ సారాంశం.

అతికష్టం మీద వీళ్లకు గుడికి దూరంగా పాపవాశనానికి దగ్గరగా వున్న కాటేజీలు ఇవ్వబడ్డాయి. కాటేజీల్లో నీళ్లు లేవు.

పెళ్లికొడుకుని, పెళ్లికూతుర్ని పాపవాశవానికి తీసుకువెళ్లి మంగళస్నానాలు చేయించారు. కొట్టుకుపోకుండా ఒకళ్లిద్దరు వాళ్లని పట్టుకున్నారు.

"పెళ్లికి వీడియో లేకపోతే ఎలాగ బావగారూ" అన్నాడు పెళ్లికొడుకు తండ్రి.

"ఇప్పుడెక్కడ దొరుకు తాడండీ వీడియో గ్రాఫర్. ఇంకొకసారి చూసుకోవచ్చు ఈసారికి ఇలా కానిచ్చేయండి" అన్నాడు పెళ్లికూతురి మేనమామ.

"చాల్లేవయ్యా పెద్దమనిషీ ఇది పెళ్లనుకున్నావా, ఇంకేమైనా అనుకున్నవా. ఈసారి ఇంకోసారి అంటున్నావు. ఇంతోటి దిక్కుమాలిన సంబంధం దొరికిందికదాని ఎన్నిసార్లు చేసుకోమంటావు పెళ్లి. నువ్వు ఇంకోసారి మాట్లాడావంటే బాగుండదు" అంటూ వార్నింగ్ ఇచ్చింది పెళ్లికొడుకు మేనత్త. ఆవిడ అక్కసుకు కారణం వేరే వున్నది. తన కూతుర్ని ఇతనికి కట్టబెడదామనుకుంది. కానీ అబ్బాయి ఒప్పుకోలేదు.

ఎలాగయితేనేం ఒక వీడియో గ్రాఫర్ని పట్టుకొచ్చారు. పురోహితుడు విఘ్నేశ్వరపూజ ప్రారంభించాడు. తనుకూడా వీడియోలో పడుతున్నాననే సంబరంతో "తాళి కట్టయ్యా స్వామి" అన్నాడు వీడియో గ్రాఫర్ తంగవేలు

"అదేమిటయ్యా ఇంకా చాలా తతంగం వుంది. ముహూర్తానికి జీలకర్రా, బెల్లం వుంచాలి వధూవరులు ఒకరి తలమీద ఒకరు ఆ తర్వాడ తాళి కట్టడం" విశదీకరించాడు. పురోహితుడు.

"మీ ఆంధ్రా పెళ్లిళ్లు చాలాసేపు జరుగుతాయప్పా వేమ తొందరగా పూడవాలి" అన్నాడు తంగవేలు. దాంతో తాళి కట్టిస్తున్నట్టుగా ముందు వీడియో తీశారు. ఆ తర్వాత అది విప్పేసి పెళ్లి యథావిధిగా జరిపించారు. పసువు బట్టలతోనే స్వామి వారి దర్శనం.

ఆ మర్నాడే అబ్బాయి ఊళ్లో పెళ్లి రిసెప్షన్ వుండడంతో వెంటనే తిరుగు ప్రయాణమయ్యారు.

"అమ్మాయి నీళ్లోసుకుంటే నీ పేరే పెడతాం వెంకటరమణా" అన్నదొకావిడ భక్తి పారవశ్యంతో. ఇంటికెళ్లగానే శుభ్రంగా స్నానం చేయాలనుకుంది. పెళ్లికూతురు. ఆ అమ్మాయికి అసలే కంపరంగా వుంది.

పెళ్లికొడుకు మాత్రం ముసిముసి నవ్వులు కురిపిస్తున్నాడు.

"ఏమిటో మా బుజ్జిగాడి పెళ్లి ఘనంగా ఇంటి దగ్గర జరిగితే చూద్దామనుకున్నాం. చివరికి ఇలా గుళ్లో పెళ్ళయింది." అంటూ బాధపడింది. పెళ్లికొడుకు ముత్తవ తల్లి.

అది విన్న పెళ్లికూతురి తండ్రి జుట్టు పీకేసుకుని అందరెదురుగా పీక్కోలేక పళ్లు పటపట కొరుక్కుంటూ కూర్చున్నాడు.

ఎందుకంటే వాళ్ల ఊళ్లో అయ్యే పెళ్లి ఖర్చుకంటే ఈ ఖర్చు చాలా ఎక్కువయింది. ●